ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- ప్రజావాణిలో అర్జీల స్వీకరణ

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, ఇతర అధికారులు

జగిత్యాల, జనవరి 27, (నమస్తే తెలంగాణ): ప్రజావాణిలో వచ్చి అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్లు బీఎస్ లత, గౌతమ్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు శాఖల వారిగా స్వీకరించిన దరఖాస్తులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో తమ సమస్యలను నివేదించుకుంటే వాటికి పరిష్కార మార్గం దొరుకుతుందన్న నమ్మకంతో ప్రజలు వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ప్రజావాణిలో మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి సబ్ డివిజనల్ అధికారులు, మధుసూదన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చార్జింగ్ సైకిల్ ఇప్పించండి సారూ

నేను దివ్యాంగుడిని. చార్జింగ్ సైకిల్ కోసం ఇప్పటికే నాలుగైదు సార్లు కలెక్టర్ ఆఫీస్‌కు వచ్చి దరఖాస్తు ఇచ్చినా. సైకిల్ అచ్చెటట్లు చేత్తంపో అని చెప్పుడే కాని సైకిల్ మాత్రం ఇయ్యలేదు. నడవడం కష్టంగా ఉంది. సారూ ఇప్పటికైనా చార్జింగ్ సైకిల్ ఇప్పించండి.

-రొండి రాజయ్య, నర్సింగాపూర్, (జగిత్యాల మండలం)

క్రషర్‌తో మా పొలాలు దెబ్బ తింటున్నయి

మా పొలాల సమీపంలో ఏర్పాటు చేసిన స్టోన్ క్రషర్‌తో పంట పొలాలు, ఆయిల్ పామ్ తోటలతో పాటు తమ ఆరోగ్యాలు దెబ్బతింటున్నయి. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్టోన్ క్రషర్‌ను మూసివేయించాలి.

-కొమ్ముల కమలాకర్‌రెడ్డి, ముత్యంపేట (మల్యాల మండలం)

జగిత్యాల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

జగిత్యాల/సారంగాపూర్/మేడిపల్లి/గొల్లపల్లి/మెట్‌పల్లి రూరల్/పెగడపల్లి/వెల్గటూర్/కోరుట్ల/రాయికల్, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫైడ్ పెన్షన్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం చేరవద్దని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనంద్‌రావు కోరారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో జగిత్యాల అర్బన్, రూరల్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విద్యాదేవి, పద్మ, చంద్రశేఖర్, విజయ్ రావు, ఏవీఎన్ రాజు, చీటి భూపతి రావు, దుబ్బయ్య, శశికళ, వేణుగోపాల రావు, హరీశ్, షఫీ, రమేశ్, శోభన్ బాబు, తిరుపతి, వేణుగోపాల్, ప్రభాకర్, రాజేశ్, బాపురెడ్డి, సదానంద చారి, నాగార్జున, నరేశ్, సుఖేశ్, అబ్దుల్లా బేగ్, సుమలత, అరుణ, రాజేశ్ పాల్గొన్నారు. అలాగే, సారంగాపూర్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ జమీర్‌కు పీఆర్టీయూ నాయకులు మానేరు శంకరయ్య, సంగ శ్రీధర్, రాజనర్సయ్య, ఉమేశ్, శేఖర్, శ్రీనివాస్, విఠల్, రవీందర్, సతీశ్, గోపీ, శ్రీనివాస్, కిరణ్ వినతి పత్రం అందజేశారు. అలాగే, గొల్లపల్లి తహసీల్దార్ వరందన్‌కు పీఆర్టీయూ నాయకులు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, రాయిల్ల శ్రీనివాస్, దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, రవి, రత్నాకర్, రమేశ్, నరేందర్, రవీందర్, లక్ష్మణ్, దయాకర్, తిరుపతి, అశోక్ వినతి పత్రం ఇచ్చారు. అలాగే, మేడిపల్లి, భీమారం తహసీల్దార్లు వసంత, రవికిరణ్‌కు పీఆర్టీయూ నాయకులు రాజేందర్‌రావు, బొంగోని మల్లేశంగౌడ్, వడ్లగట్ట రాజేందర్, ప్రవీణ్, ఉపాధ్యాయులు భూమయ్య, ప్రశాంత్, శ్రీనివాస్ వేర్వేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. మెట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు పీఆర్టీయూ నాయకులు బాలకిషన్, గంగాప్రసాద్, గణేశ్, అనూజ, నరేందర్, జగన్మోహన్, సుధాకర్, సంతోష్, శ్యామ్‌సుందర్ వినతిపత్రం అందజేశారు. పెగడపల్లిలో తహసీల్దార్ రవీందర్‌కు పీఆర్టీయూ నాయకులు ఎలుగు మునీందర్, కోడూరి లక్ష్మీరాజం, వేల్పుల శ్రీనివాస్, శ్రావణ్, అశోక్‌రెడ్డి, శ్రీధర్, నరేశ్, సంజీవరెడ్డి వినతి పత్రం అందజేశారు. అలాగే, వెల్గటూర్ తహసీల్దార్ శేఖర్‌కు పీఆర్టీయూ నాయకులు చింతపండు నర్సింగం, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, రాకేశ్, పోచన్న తదితరులు వినతి పత్రం అందజేశారు. కోరుట్ల పట్టణంలో తహసీల్దార్ ఇట్యాల కిషన్‌కు పీఆర్టీయూ నాయకులు వాజిద్, నవీన్ కుమార్, శ్రీనివాస్, సైఫోద్దీన్, దామోదర్, యూసుఫ్ అలీ, శశాంక్, శేఖర్ వినతి పత్రం అందజేశారు. రాయికల్ తహసీల్దార్ ఎంఏ ఖయ్యూంకు పీఆర్టీయూ నాయకులు పొన్నం రమేశ్, లక్కాడి రాజిరెడ్డి, అక్కినపెల్లి సతీశ్, కన్నవేని మల్లారెడ్డి, దొంతి సతీశ్, సిలివేరి రమేశ్, ఉపాధ్యాయులు తరంగిణి, గంగజమున, తిరుమల, వనిత, పద్మజ, అర్షియా, రవీందర్, మల్లేశం, సత్యనారాయణ, నాగరాజు, సామల గంగాధర్, శ్రీనివాస్ రెడి, పారిపెల్లి గంగాధర్ వినతి పత్రం అందజేశారు.

ఎమ్మెల్సీని కలిసిన విద్యార్థి సంఘం నాయకుడు

ఎమ్మెల్సీకి వివాహ ఆహ్వాన పత్రిక అందజేస్తున్న వెంకటేశ్

సారంగాపూర్, జనవరి 27: బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సంఘం నాయకుడు జక్కుల వెంకటేశ్ సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 7న వెంకటేశ్ వివాహం నిశ్చయం కాగా, ఎమ్మెల్సీకి మొదటి శుభలేఖ అందజేసి, తన వివాహానికి రావాలని ఆహ్వానించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, జనవరి 27: రేచపల్లి గ్రామానికి చెందిన కాటిపెల్లి రాజేశ్వర్ రెడ్డి పెద్దకర్మ సోమవారం నిర్వహించగా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎడమల సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. అలాగే, బాధిత కుటుంబాన్ని వైద్యులు ఎడమల శైలేంధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మేడిపెల్లి మనోహర్ రెడ్డి, భుక్యా సరళ, మాజీ సర్పంచులు ఎడమల జయ-లక్ష్మారెడ్డి, మోత్కూరి ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ రాచకొండ రాజేశం, నాయకులు ఎండీ ఇబ్రహీం, ఎడమల సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజేశం, మాజీ వార్డు సభ్యుడు బేర మహేశ్ పరామర్శించారు.

సంక్షేమ పథకాలు అందించాలని వినతి

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

జగిత్యాల, జనవరి 27: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో సోమవారం బీర్పూర్ మండలం కండ్లపల్లికి చెందిన ఎస్టీలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ రవి, తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

పిల్లలతో ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి

కొడిమ్యాల, జనవరి 27: మండల కేంద్రంతో పాటు నాచుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఐసీడీఎస్ మల్యాల సీడీపీవో వీరలక్ష్మి సందర్శించారు. కేంద్రాలు సొంత భవనాలా లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారా అని పరిశీలించారు. లోపల గోడలు పైకప్పు, కరెంట్, మరుగుదొడ్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రిజిష్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఐకి సత్కారం



సీఐని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ నీల, నాయకులు

మెట్‌పల్లి, జనవరి 27: ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన సీఐ నిరంజన్‌రెడ్డిని పట్టణ లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శి గుండా రాకేశ్, కోశాధికారి నాంపల్లి వేణు, ఆల్‌రౌండర్ గంగాధర్, వెల్మల శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, జనవరి 27: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇండియన్ పోలీసు మెడల్‌కు ఎంపికైన సీఐ నిరంజన్‌రెడ్డిని మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు వేర్వేరుగా సన్మానించారు. సోమవారం మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో సీఐని కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాలెపు నీల, నాయకులు పుల్ల కిషన్‌గౌడ్, చిట్యాల రాజారాం, పీసు తిరుపతిరెడ్డి, చౌట్‌పల్లి అంజయ్య, గడ్డం రాజిరెడ్డి, గంట రాజేశ్వర్, బద్ధం రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మేడిపల్లి, జనవరి 27: భీమారం మండల కేంద్రంలో చెరుకూరి లక్ష్మి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పరామర్శించి, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన వెంట నాయకులు బక్కూరి నరేశ్, చెక్కపెల్లి సంజీవ్, ముంజ కిషన్, తేలు నరేశ్, చెక్కపెల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, పెద్దిరెడ్డి స్వామిరెడ్డి, తదితరులున్నారు.

మండల కార్యవర్గం

రాయికల్, జనవరి 27: రాయికల్‌లో లయన్స్ క్లబ్ మండల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మహ్మద్ రుక్మొద్దీన్, సంయుక్త కార్యదర్శులుగా గట్టు రమేశ్, నర్సయ్య, కోశాధికారిగా సింగని రమేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా వాసరి రవి, క్రీడా కార్యదర్శిగా బత్తిని భూమయ్య, కార్యవర్గ సభ్యులుగా భూషణవేని శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఏలేటి నర్సింహా రెడ్డి, గంప ఆనందం, కొత్తపెల్లి ప్రసాద్, బొంగోని భూమా గౌడ్, ఆర్మూరి నరేందర్, కుంట జీవన్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా ఎద్దండి లింగారెడ్డి, చల్ల శేఖర్ ఎన్నికయ్యారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

మల్లాపూర్, జనవరి 27: మండల కేంద్రంలోని కేవీఎస్ఆర్ మినీ స్టేడియంలో ఎంపీఎల్ సీజన్-3 మండల స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ జడ్పీటీసీలు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎలాల జలపతిరెడ్డి, నాయకులు కొమ్ముల చిన్నారెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, వాకిటి సత్యంరెడ్డి, పోటేల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మేడిపల్లి, జనవరి 27: భీమారం మండలం గోవిందారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జశ్వంత్, విగ్నేష్, నాగమణి పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపి మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మీరామ్‌నాయక్ సోమవారం తెలిపారు. కాగా పాఠశాలలో విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్‌ను ప్రధానోపాధ్యాయుడు అశ్వక్ హుస్సేన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కవిత, శోభన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పాఠశాలకు నగదు అందజేత

పాఠశాలకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కోరుట్ల రూరల్, జనవరి 27: మండలంలోని పైడిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి రూ.15 వేలు ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కు అందజేశారు. అలాగే, గ్రామానికి చెందిన ఆడెపు శివరాములు రూ.38వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు అయిల్నేని జగన్‌మోహన్‌రావు, నాయకులు తురగ సంజీవరెడ్డి, గోపాల్, ఆశిరెడ్డి రాజేశం, ఆవునూరి కాశీరెడ్డి, రాము, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ కుటుంబానికి పరామర్శ

పెగడపల్లి, జనవరి 27: మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ గజ్జెల వసంత మూడు రోజుల క్రితం మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించారు. ఇక్కడ నాయకులు ఆనందం, కరుణాకర్‌రావు, స్వామి, పుల్లూరి సత్యనారాయణ, నగావత్ తిరుపతినాయక్, ముంబాయి రాజిరెడ్డి, ఆరెల్లి లక్ష్మీరాజం, పాశం శ్రీనివాస్‌రెడ్డి, తోడేటి లోకేశ్‌యాదవ్, ముస్కు మల్లికార్జున్ రెడ్డి, నరేందర్ తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

కోరుట్ల రూరల్, జనవరి 27: మండలంలోని పైడిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి రూ.15 వేలు ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కు అందజేశారు. అలాగే, గ్రామానికి చెందిన ఆడెపు శివరాములు రూ.38వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు అయిల్నేని జగన్‌మోహన్‌రావు, నాయకులు తురగ సంజీవరెడ్డి, గోపాల్, ఆశిరెడ్డి రాజేశం, ఆవునూరి కాశీరెడ్డి, రాము, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నలుగురు బైండోవర్

కథలాపూర్, జనవరి 27: కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామశివారులో అటవీ భూములను ఆక్రమించారనే కారణంతో నలుగురిని సోమవారం తహసీల్దార్ వినోద్ ఎదుట బైండోవర్ చేసినట్లు అటవీ శాఖ ఇన్‌చార్జి సెక్షన్ అధికారి సురేశ్‌కుమార్, బీట్ ఆఫీసర్ శివరాజ్ తెలిపారు. అంబారిపేట గ్రామానికి చెందిన శేరు రాజం, బోదాసు లింగయ్య, పల్లపు శంకర్, పల్లపు పెద్దరాజం అటవీభూములను ఆక్రమించుకున్నారని, అటవీశాఖ నిబంధనల ప్రకారం వారిపై కేసు నమోదు చేశామన్నారు. తహసీల్దార్ ఎదుట నలుగురిని బైండోవర్ చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడిచిపెట్టినట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

వసంత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పశువైద్య శిబిరం

కొడిమ్యాల, జనవరి 27: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో సోమవారం కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ ఎస్వీ రెడ్డి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 48 పశువులకు వివిధ పరీక్షలు చేయగా, 35 దూడలకు నట్టల నివారణ మందు వేశారు. పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కమలాకర్, రాకేశ్, పాల కేంద్రం చైర్మన్ మనోహర్‌రెడ్డి, సెక్రటరీ చల్ల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం



పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్

ధర్మపురి, జనవరి 27: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం తాజా మాజీ కౌన్సిలర్లు జక్కు పద్మ-రవీందర్, సంగనబట్ల సంతోషి-దినేశ్, వేముల నాగలక్ష్మి-రాజేశ్, గరిగె అరుణ-రమేశ్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి దుస్తులు అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, వేసవిలో పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

విద్యుత్ అధికారులకు సత్కారం



కోరుట్ల రూరల్: లైన్‌మెన్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

కోరుట్ల రూరల్, జనవరి 27: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో విద్యుత్ లైన్‌మెన్‌గా పని చేస్తున్న ఆర్మూర్ శేఖర్ గణతంత్ర వేడుకల్లో భాగంగా వరంగల్‌లో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నాడు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయనను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరికెల్ల మల్లారెడ్డి, కార్యదర్శి సరిత, నాయకులు శేఖర్, సరికెల్ల సోము, పూదరి నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయికల్, జనవరి 27: ఒడ్డెలింగాపూర్ సబ్ స్టేషన్ సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న గన్నె మల్లారెడ్డిని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఈ రాజేశం సన్మానించారు. మల్లారెడ్డి ఇటిక్యాల, ఒడ్డెలింగాపూర్, వీరాపూర్, తాట్లవాయి సబ్ స్టేషన్లలోని ఖాళీ స్థలాల్లో తనే స్వయంగా మొక్కలు కొనుగోలు చేసి, నాటి సంరక్షించే బాధ్యత తీసుకున్నాడు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, లైన్‌మెన్లు లక్ష్మణ్, రమణా చారి, అసిస్టెంట్ లైన్‌మెన్లు సంపత్, వినోద్, శ్రీనివాస్, తాత్కాలిక కార్మికులు తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం

మాట్లాడుతున్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్

మల్లాపూర్, జనవరి 27: గౌడ కులస్తులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన ముద్దం శరత్‌గౌడ్, బండి లింగస్వామి గౌడ్‌పై ఇటీవల కేసు నమోదు కాగా, సోమవారం ఆయన సంఘ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లపల్లి రామాగౌడ్, కార్యదర్శి రంగు రామాగౌడ్, నియోజక వర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.

'చర్యలు తీసుకోవాలి'

వెల్గటూర్, జనవరి 27: ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా, అంబేద్కర్, మహాత్మా గాంధీ, ఇతర జాతీయ నాయకుల చిత్రపటాలను అవమాన పరిచిన మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక వివేకానంద విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వెల్గటూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమారస్వామి, మోకెనపల్లి సతీశ్, ఎనగందుల సతీశ్, చొప్పదండి బుచ్చిలింగం, చొప్పదండి సతీశ్, మంతెన లక్ష్మణ్, చుంచు మల్లేశం, లింగంపల్లి లక్ష్మీరాజు, హనుమయ్య, వినయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

జగిత్యాల, జనవరి 27: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, వేసవిలో నిరాటంకంగా అందించడానికి నోడల్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారని జిల్లా విద్యుత్ ఎస్ఈ సాలియా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలలోని సర్కిల్ కార్యాలయంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై బుధవారం నోడల్ అధికారి తిరుమల్‌రావు సమీక్షా సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

పల్లె దవాఖానకు బీరువా వితరణ

వెల్గటూర్, జనవరి 27: ఎండపల్లి మండలం కొత్తపేట పల్లె దవాఖానకు బీరువా లేక మందులు నిల్వ చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు జీవన్మూర్ ట్రస్టు చైర్మన్ జీరెడ్డి మహేందర్‌రెడ్డిని ఏఎన్ఎంలు లావణ్య, విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు కోరారు. స్పందించిన మహేందర్‌రెడ్డి రూ. 10 వేల విలువైన బీరువా బహూకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లవకుమార్, కార్యదర్శి గోమతి, నాయకులు పోలోజు శ్రీనివాస్, లచ్చయ్య, గురువయ్య, రాజు తదితరులున్నారు.

ప్రత్యేకాధికారిగా గౌతమ్‌రెడ్డి

మెట్‌పల్లి: ప్రత్యేకాధికారి గౌతమ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

మెట్‌పల్లి, జనవరి 27: మెట్‌పల్లి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మున్సిపల్ కమిషనర్ మోహన్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఇక్కడ మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈఈ నాగేశ్వర్‌రావు, ఏఈ తిరుపతి, ఆర్వో మీర్జాఅజ్మతుల్లాబేగ్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్‌కుమార్, సిబ్బంది ముజీబ్, వెంకటేశ్, రత్నాకర్, విష్ణు, శివ ఉన్నారు.

కోరుట్ల, జనవరి 27: కోరుట్ల మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్‌ను మున్సిపల్ కమిషనర్ తిరుపతి, అధికారులు శాలువాతో సత్కరించారు. ఇక్కడ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, తదితరులున్నారు.

సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేయాలి

ఇబ్రహీంపట్నం, జనవరి 27: మండలంలోని వర్షకొండ గ్రామంలో తిరిగి సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేయాలని వర్షకొండ గ్రామ రైతులు సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో వర్షకొండలో ఉన్న సహకార సంఘాన్ని ఇబ్రహీంపట్నంలోని సహకార సంఘంలో విలీనం చేసిన